214128701

# ప్రబోధ 34

చదువుల్ నేర్చితి నంచు గర్వము వహించన్ రాదు నరున్నయా
చదువే పాటిది, విద్యకున్ వినియమే సద్రూపమౌ నేర్వద
గ్గది యెంతో కలదంచు గర్వమురహంకారంబులన్ బాయుడే
వృది దానన్ తలపోయుచుండు సుగల జయా లవిద్యాపతీ!

విద్యార్థులారా!

తల్లి తండ్రి గురువు దైవము వరుసగా మనము అందరి నోటి నుండి వింటూనే వున్నాము ఈ క్రమమునకు తగిన అర్థమలయేమిటో గుర్తించటానికి ప్రయత్నించాలి. మనము పుట్టిన తక్షణమే మన కనుదృష్టికి కనుపించేది తల్లి. ఆమె పాలిచ్చి లాలించి పాలించి పోషించేది. అట్టి స్థితియందు అజ్ఞానముతో కూడిన బాలునికి తండ్రిని చూపించి తన అభివృద్ధికి తగిన మార్గమును ఆదేశించేది తల్లి. ఎట్టివారికైననూ తండ్రిని చూపునది తల్లియే కాని అన్యులు కాదు. తండ్రి తిండి బట్టలనిచ్చి అభివృద్ధిగావించి తన యొక్క వున్నత స్థాయిని కోరి గురువును చూపించేవాడు తండ్రి గురువు ప్రజ్ఞానమునుపదేశించి, తనయొక్క జీవితమునకు ఆధారమైన తెలివితేటలను పెంపొందింప జేసి యేకత్వమైన జ్ఞాన తత్వాన్ని ప్రబోధించి దేవుని చూపే వాడు గురువు. కనుక యీ వరుస క్రమము ననుసరించి తల్లి తండ్రి గురువు దైవము అనునవి ఒకరినుండి మరొకరి స్థాయికి గొనిపోయే సోపానములని మనము గుర్తించాలి.

అటులనే భక్తి మొదటిది. భక్తి అనగా భగవంతుని ప్రేమ రసామృతమును చవిచూపించేది. మధురానందమును ప్రబోధించేది. దివ్యత్వములో వుండిన పవిత్రమైన ఆనందాన్ని అందించేది. అనంతత్వమైన, అమృతత్వమైన, అమరత్వమైన ఆనందాన్ని అందించేది. ఈ భక్తి క్రమక్రమేణా పెరిగి జ్ఞానమునకు అవకాశమునందిస్తుంది. ఈ జ్ఞానమనగా కేవలము లౌకిక జ్ఞానమేకాక, ఆధ్యాత్మిక జ్ఞానమును కూడను ప్రబోధించి, వున్నతమైన యేకత్వమును నిరూపించి అనేకత్వములో వున్న దివ్యత్వమును ప్రబోధించేది. ఇట్టి ప్రాకృతమైన విషయమును గుర్తింప జేసి యివన్నీ కూడను అనిత్యము, అశాశ్వతము, అసత్యమనే సత్యమును నిరూపించి వైరాగ్యమునకు గొనిపోయేది. ఈ జ్ఞానము యెంత కలిగినా కోటికి, యెంత కాలముండినా కాటికే అనే సత్యాన్ని నిరూపింపచేసేది. ఈ విధమైన ప్రబోధలు సల్పు వైరాగ్యము నుండి కేవలము తత్వస్థితికి గొనిపోతుంది. తత్వమనగా మహావాక్యము లందున్న అహం బ్రహ్మాస్మి, తత్వమసి, ప్రజ్ఞానం బ్రహ్మ, అయమాత్మా బ్రహ్మ అనే యేకత్వానికి తీసుకొని పోతుంది. ఈ తత్వ

214128702

క్రమక్రమేణా మోక్షమునకు ప్రవేశిస్తుంది. ఏతావాతా భక్తి జ్ఞాన వైరాగ్య తత్వములు ఈ నాల్గింటి సోపానములు ముక్తికి మార్గములు అని చూపించింది.

ఈ ఐదింటి యొక్క పరమార్థమును ప్రబోధించేదే భాగవతము. భాగవత మనగా భగవంతుని యొక్క దివ్యలీలా సుగుణ గణ విశేషణములను ప్రబోధించేది. వీటిని మనము పఠించటము చేత, అనుభవించటము చేత, ఆనందించటం చేత మనము బాగవుతాం. కనుకనే భాగవత మనగా బాగవుతామనేదే దీని అర్థము. ఈ భాగవతమునకు ఐదు అక్షరము లుంటున్నవి. భా-గ-వ-త-ము. భ-మొదటి అక్షరము. భక్తికి సంకేతము. గ రెండవ అక్షరము. జ్ఞానమునకు సంకేతము. వ-మూడవ అక్షరము వైరాగ్యమునకు సంకేతమవుతుంది. త నాల్గవ అక్షరము తత్వాన్ని నిరూపిస్తుంది. ఈ నాల్గింటి మార్గము చేతనే ఐదవదైన ముముక్షుత్వమనే మోక్షము దీనిని ప్రదర్శింప జేస్తుంది. భాగవతము అనగా భక్తి, జ్ఞాన, వైరాగ్య, తత్వ, ముక్తులు ప్రసాదించేది.

ఇట్టి భాగవతమునందు ప్రహ్లాదుని యొక్క వాక్యములు ఆదర్శములు. ప్రహ్లాదుడు ఒక విద్యార్థి. ఈ విద్యార్థి యనేక విద్యలు అభ్యసిస్తూ వచ్చాడు. ఈ విద్యల యందున్న మూలాధార తత్వమును గుర్తించాడు. తోటి విద్యార్థులతో చెప్తున్నాడు.

దీన శుభము లేదు. దివ్యకీర్తియు లేదు.
జగతి పుట్టి పుట్టి చచ్చి చచ్చి
వరలనేల మనము పుట్టని చావని
త్రోవ వెదకుకొనుట దొడ్డబుద్ధి.

త్రోవ వెదుకుకొనుట దొడ్డబుద్ధి అన్నాడు. ఇదే ద్వాదశాక్షరము యొక్క మంత్రము. త్రోవ వెదుకొనుట దొడ్డ బుద్ధి. యివి పన్నెండక్షరములు. ఇదే ద్వాదశాక్షరి మంత్రము. అయితే యీ త్రోవను వెతుక్కోవటం. ఎచ్చనుండి వస్తిమో అచ్చటుకి పోయే త్రోవను మర్చిపోయి నాము. మరచిపోవటం చేత తిరిగి దానిని వెతుక్కోవటం అనేది సంభవిస్తున్నది. మరుపే లేకుండిన వెతికే అవసరమే లేదు. అయితే ఎక్కడనుండి వచ్చాము అనేది యేమి ఆధారము.

భగవద్గీత యందు ప్రత్యక్షముగా ప్రబోధించిన ఉపదేశములలో 15వ అధ్యాయములో 7వ శ్లోకములో తాను యెట్టివాడు అనేది మమైవాంశో జీవలోకే, జీవభూతస్సనాతనః మానవుడనేవు కేవలము ప్రకృతి అంశము కాదు. తల్లిదండ్రుల అంశము కాదు. పంచభూతముల అంశము కాదు. మమైవాంశో నా అంశమే అని చెప్పాడు. కనుక అంశము అనేది ఆధారమును వదలి అరక్షణమైనను వుండుటకు వీలుకాదు. కొమ్మ వృక్షమునకు అంశము. కానీ వృక్షమును వదలి కొమ్మ విడిగా బ్రతుకలేదు. బిడ్డ తల్లి అంశము. తల్లిని వదలి బిడ్డ బ్రతుకలేదు. అదే విధముగనే మానవుడు దైవ అంశము. కనుక దైవ అంశమును వదలి తాను వుండుటకు వీలుకాదు. నవు

214128703

అనుకోవచ్చు. నేను దైవాన్ని స్మరించకుండా వున్నాను కదా అని. కాని అది పొరపాటు. దైవము యెద ఒక అంతరాంతరాళములో తాను సాక్షిభూతుడుగా వుంటున్నాడు. నీవు తెలియక పోవచ్చును. దైవానుగ్రహము, దైవకటాక్షము అనేది లేకుండిన మానవుడు జీవించటము దుర్లభము. కాని యిట్టి కష్టములకు బాధలకు కారణమేమిటి? అట్టి ఆధారమైన దైవమును మరచటమే యీదుఃఖమునకు, యీరోగములకు, యీకష్టములకు కారణము. కావున అట్టి మరచిన త్రోవను మనము తిరిగి వెతుక్కోటానికి ప్రయత్నించాలి.

మీకందరికి తెలుసు. బిడ్డ పుట్టిన తక్షణమే క్వా క్వా అని అరుస్తుంది. క్వ అనగా ఎక్కడ నా జన్మస్థానమెక్కడ, నా స్వస్థానమెక్కడ అని అరచుకుంటున్నాడు. స్వస్థానము యెక్కడ అని అరచేది యిలాంటి స్థితిలో. అన్నీ మరచి నిర్మలంగా, నిస్వార్థమైన హృదయముతో ఆ పసిపాప హృదయమునుండి ఆ పవిత్రమైన స్వచ్ఛమైన, సత్యమైన పిలుపు వినిపిస్తుంది. కాని పెరుగుతూ పెరుగుతూ విషయ వాసనలు, జగత్సంబంధమైన బంధములు అన్నింటిని పెంచుకోటం చేత తన స్వస్థానమును సహజముగా మరచిపోతున్నాడు. కనుక లోకవాంఛలను అభివృద్ధిగావించుకోటం చేతనే తన యొక్క స్వస్థానము యొక్క భావమును విస్మరిస్తున్నాడు. అందువలనే మనము దైవమును మరచినప్పుడే దుఃఖములకు సముఖులవుతున్నాము. పురందరదాసు చెప్పాడు: 'మరదు నిన్ను దయను నిన్ను' అనగా నిన్ను నేను మరచిపోటం చేతనే యీపుట్టిలో నేను వచ్చి పుట్టాను. చిన్మయ రూపుడైన నిన్ను మరచటం చేత మృణ్మయాకారుడనై జన్మించాను. భగవంతుడా నిన్ను మరచటం చేతనే నేను యీదుఃఖములకు గురైపోయాను. కనుక నిన్ను మరువని తత్వాన్ని నాకు అనుగ్రహించమని కోరాడు. కనుక మానవజీవితము బయటనుండి వచ్చినది కాదు. భగవంతుని నుండి వచ్చినది. మన వెంట వచ్చునది సంసారము కాదు. సంస్కారము. సంసారమును కోరవలసినదే కాని ప్రేమించవలసినది కాదు. కనుక మనము మంచి మాటలను, మంచి విషయములను అతిశ్రద్ధతో మనము హృదయమునందు అభివృద్ధిపరచుకొని తద్వారా మన జీవితాన్ని దైవత్వముపైపు మరల్చటము అత్యవసరము. భగవంతునికి ఒక పీఠముగా వుండవలసిన మానవుని పవిత్రమైన హృదయము యీనాడు దుర్భావములకు, దురభ్యాసములకు ఆలవాలమై వుంటుండాది. కనుక యిట్టి హృదయమును పరిశుద్ధము చేసుకొని పవిత్రమైన పరమాత్మునకు పీఠముగా యేర్పరచుకోటం అత్యవసరము. కాని విద్యలు పెరుగు కొలది వికారములు కూడను అధికమవుతున్నాయి.

ఈ విద్యలవల్ల మనకు లభించేది కేవలము అవిద్యలే కాని విద్య యొక్క సారము మనము యేమాత్రము అనుభవించలేము. భౌతికమైన సుఖసంతోషములను మనము ఆశించి నిత్యసత్యమైన దైవత్వమును మనము విస్మరించటము మానవుని యొక్క కర్తవ్యము కాదు. చదువుకంటె సంస్కారము మిన్న. అధికారముకంటె నిత్యజీవితములో మనము అను

భవించే జ్ఞానము అత్యవసరము. కాని యీనాడు మనము లోకజ్ఞానము దూరము చేసుకొని, బ్రహ్మజ్ఞానమును విస్మరించి యే జ్ఞానమునో మనము అనుసరిస్తున్నాము. అది యజ్ఞానమో మనకు అర్థము కావటం లేదు. కనుక general knowledge అనే దానిని మనం అభివృద్ధి గావించుకోవాలి. నిత్యజీవితములో మనవెంట జంట వుంటుంది మనకు అన్ని విధములా జీవితమును సాధింప జేసేది general knowledge

ఒక రైతుకు యిరువురు కుమారులు వుంటుండేవారు. పెద్దకుమారుడు తండ్రిననుసరిస్తూ యేదో ఒకవిధముగా తండ్రి అడుగుజాడలలో తన జీవితాన్ని గడుపుతూ వచ్చేవాడు. రెండవ కొడుకు చిన్నవాడు కనుక అతడు స్వేచ్ఛా విహారము సలుపుతూ వచ్చాడు. అనేకమంది మిత్రులతో కూడి కాలమునంతా వ్యర్థము గావిస్తూ వచ్చేవాడు. ఈలోపల తండ్రి మరణించాడు. పెద్దకుమారుడు తమ్మునితో నాయనా ఒక్కొక్కరు ఒక్కొక్క బాధ్యత తీసుకుందాం. 'నీవు పొలాలు చూచుకో, నేను గ్రామవ్యవహారములంతా చూచుకుంటాను'. అని చెప్పాడు. కొంచెము ధనము వుండుటవలన యీ పిల్లవాడు యిష్టానుసారముగా ప్రవర్తిస్తూ పొలము దగ్గరకు పోకుండ యీ ధనము దమ్ము చేత మిత్రులను అభివృద్ధి గావించుకుంటూ వచ్చాడు. ఈ విధముగా వస్తూ రావటం చేత కొంతమంది మిత్రులు యీ రెండవ కుమారునికి దుర్బోధలు చేశారు. పిచ్చివాడా నీవు పొలములు పొలములు అని చెప్పి నీవు బయటంతా తిరుగుతుంటే మీ అన్నగారు చక్కగా సంపాదించుకొని కూడబెట్టుకుంటున్నాడు. కనుక నీ వేయింటి దగ్గర వుండి అన్నగారినే పొలము పంపించే యేర్పాటు చేయి అన్నాడు. ఈ రెండవ కొడుకు చదవలేదు. ఏదో అంతో యింతో చదివినా కానీ పిచ్చి చదువులు చదివాడు. లోకజ్ఞానము శూన్యమైన చదువులు చదివాడు. అప్పుడు అన్నగారు మంచి మాటలతో నే చెప్పి తమ్ముడా నీకు లోకజ్ఞానము లేదు. కనుక యిందులో నీవు ప్రవేశిస్తే కొన్ని ప్రమాదములకు గురౌతావు కనుక నువ్వు కొంతవరకు ఓపిక పట్టుకొని నీ స్నేహితుల మాటలు విసర్జించి నీవు పొలమునకు పోయి చూసుకుంటూ వుండమని బోధించాడు. కానీ యీ స్నేహితుల యొక్క ప్రబోధలు చాలా బలవత్తరమైనవి అందువల్ల అన్న మాటలను ధిక్కరించాడు. ఇంక అన్న చేయునది లేక తన దగ్గర కూర్చుని నాయనా కొంతకాలము నాతో సంచరించు తరువాత నేను యే విధముగా ప్రవర్తిస్తున్నానో దానిని పురస్కరించుకొని నీవు యీ సమాజములో జీవించవచ్చును అన్నాడు. సరే అన్నతో బాటు తను అరుగుపై కూర్చున్నాడు. అన్న యేమి చేస్తాడో అన్ని వాచ్ చేస్తున్నాడు. ఒకనాడు ఆ గ్రామపు పెద్ద పాపం తన తల్లిని కోల్పోయి తను బాధపడుతూ అన్న దగ్గరికి వచ్చాడు. అప్పుడు యీ అన్నగారు అతనిని ఓదారుస్తూ అన్నాడు 'తమ్ముడా తల్లిగారు గొప్ప పేరు పొందిన ఆమె. ఆమె చాలా పరమ భక్తురాలు. ఆమె మను మాత్రమే కాదు తల్లి. గ్రామానికే తల్లి. మాకందరికి తల్లి వంటిది. అలాంటి తల్లిని వియోగము చేసుకోటం చేత నీకే కాదు నాకు కూడ దుఃఖముగా వుంటుండాది అని ఓదార్చాడు. సహించుకోవాలని ఓదార్చాడు. ఇంతే నా లోకజ్ఞానమంటే అనుకున్నాడు దానినాక లక్ష్యముగా తీసుకున్నాడు. సరి

యీ మాత్రము పని చేయ లేనా నవ్వుపాలానికి పోనేను చూసుకుంటాను. అని ధైర్యముగా చెప్పాడు. ఇలా కొన్ని దినములు జరిగేటప్పటికి యెవరో ఒక మిత్రుడు భార్యను పోగొట్టుకొని తన దగ్గరకి వచ్చాడు అన్న చెప్పినట్లుగా అరె నేను మాత్రమే కాదు భార్యవురందరికీ కూడను భార్యనే నాకు కూడను భార్యనే. నేనున్న దుఃఖము నాకు కూడను వున్నదన్నాడు. ఇలా అనేటప్పటికి ఆ భార్యను పోగొట్టుకున్న వ్యక్తికి చాలా కోపం వచ్చింది. బాగా చితక కొట్టాడు. సాయంకాలం అన్న యింటికి వచ్చేటప్పటికి యిది చాలా వళ్లు నెప్పులుగా వుంటుంది బాగా మాసేజ్ చేసుకుంటున్నాడు. నాయనా! కొంచెమైనా లోకజ్ఞానము లేకపోతే యీ విధమైన ప్రమాదమునకు గురౌతావు కనుక చేతకాదు. కనుక రేపటి నుండి పాలమునకు పొమ్మన్నాడు. జగత్తులో మనము మెలగాలంటే లోకజ్ఞానమనేది చాలా అవసరం. ఈనాడు మనము కేవలము గ్రంథ పరిచయము మాత్రమే తీసుకుంటున్నాము గాని, లోకసంబంధమైన వ్యవహారములందు యెప్పుడు, యెక్కడ, యేవిధముగా నడచుకోవాలి అనే విషయము మనము యేమాత్రము కూడను తెలుసుకోటానికి ప్రయత్నించటంలేదు. మనము యేదో చదువుకున్నామని చెప్పి యేవో కొన్ని డిగ్రీలు తీసుకున్న తక్షణమే యింటి దగ్గర సేవలు కూడను మనము చేయలేకుండా పోతున్నాము. పది మందికి మనము సహాయము చేయలేకపోతున్నాము. దీనికి మన విద్యావిధానము లోపల తన యొక్క సహజమైన గుణములను కూడను కోల్పోయిన వ్యక్తి ఒకడున్నాడు. అతనే గార్గ్యుడు.

గార్గ్యుడు అనేవాడు భారద్వాజ మహర్షి వద్దకు వెళ్లి స్వామి! నేను చాలా బీదవాడిని జ్ఞానార్జన నిమిత్తము నేను యెంతో ప్రయత్నము చేస్తున్నాను. అనుగ్రహించి నన్ను మీ శిష్యులలోకి తీసుకోమని ప్రార్థించాడు. అతని శ్రద్ధాభక్తులు పురస్కరించుకొని అతనికి చక్కగా బోధిస్తూ వచ్చాడు. కాని రాత్రింబగలు యీ విద్యను బోధించటము చేత గొప్ప విద్వాంసుడైపోయాడు. అన్ని విధములైన శాస్త్రములు, వేదములు, తర్కములు, వ్యాకరణములు, సాహిత్యము యిత్యాది పాండిత్యములలో ప్రవీణుడయ్యాడు. అయితే యిది పెరిగే కొలది అహంకారము కూడను పెరుగుతూ వచ్చింది. ఇది అసహజమైనది. మీ పిల్లలందరికీ తెలిసి వుంటుంది. సీ-సా అని వుంటుంటాది. ఒకటి యిట్లా వుంటే మరొకటి యిట్లా వుంటుంది. ఈ విధముగా వుండినప్పుడే అది సరైన balance లో వుండి ఆటలాడుకోటానికి వీలవుతుంది. ఈనాడు యీ గార్గ్యుని యొక్క పరిస్థితి విద్య పెరిగే కొలది దానికి విరుద్ధమైన అహంకారము పెరుగుతూ వచ్చింది. పెరుగుతూ రావటం చేత తన యొక్క ఆనందము యేరీతిగా అనుభవిస్తూ వచ్చాడంటే ఆశ్రమానికి వచ్చిన ప్రతి పండితునితోను వాదోపవాదము చేయటము వానిని ఓడించటము అదే తన యొక్క వుల్లాసముగా భావించుకోటం. ఈ విధముగా వినోదమును అనుభవిస్తున్న గార్గ్యుని చూచాడు భారద్వాజుడు. నాయనా! యింక నీవు యీ ఆశ్రమములో వుండటానికి అర్హత లేదు. నేను పుత్ర వాత్సల్యముతో నీకు అన్ని విధములైన శాస్త్రములను బోధించాను. నీవు యింక నీ స్వస్థానమునకు

214128706

వెళ్ళి నీ తల్లి తండ్రులను సేవించి సరైన రీతిలో జీవితాన్ని గడపమన్నాడు. గురువును ధిక్కరించలేక తను యనేక విధములైన బాధలతో ఆశ్రమము ను వదలలేక వదలలేక తన యింటికి వచ్చాడు. అయితే ఆశ్రమము దాటి కొంత దూరము వచ్చి గురువు తన వీపుపైన తట్టి 'కుమారా! నీవు చాలా గొప్ప విద్వాంసుడవి. కాని నీవు వెళ్ళుతున్నావు. ఇతర విద్వాంసుల చేత నీవు యే మాత్రము కూడను తర్క వ్యాకరణముల యందు వాదోపవాదములు పెట్టి వారి మనసు బాధించకు. విద్యకు తగిన గుణము కాదు. పెద్దలను చూచి వినయముతో, విధేయతలో వారిని ఆశ్రయించాలి. గౌరవించాలి. ఇకపైన నీవు యింటికి వెళ్ళిన తరువాత యే పండితుడు వచ్చినప్పటికి గౌరవించి వారిని సరైన వినయ విధేయతలతో నీవు అతనికి సరైన గౌరవాన్ని అందించాలి. అలా నాకు వాగ్దానమివ్వమని కోరాడు భారద్వాజుడు. ఇచ్చాడు యీనాటి మన పిల్లలు యిచ్చినట్లుగా వాగ్దానమిచ్చాడు. నా జీవితములో తమ యొక్క ఆజ్ఞను శిరసావహించి జీవితము ధన్యము చేసుకుంటానన్నాడు. అదే నాయనా నీకు పుణ్యం. గురువునకు అందించవలసిన దక్షిణ యిదే అన్నాడు భరద్వాజుడు. ఇంటికి వెళ్ళాడు. రెండు మూడు దినములు యింటిలో వుండినాడు.

కాని యింటి పరిస్థితులు చాలా భయంకరముగా వుంటున్నాయి. తినటానికి తిండి లేదు. వుండటానికి కొంప లేదు. ఆ తల్లి తండ్రులు బాధపడి బిక్షము నెత్తే పరిస్థితిలో వుంటున్నారు. తల్లి పిల్లవానికి యింత పట్టెడన్నమైనా పెట్టలేకపోతున్నానని కంటి ధారలు కార్చింది. అమ్మా నీవు బాధపడనక్కరలేదు. నేను యెక్కడైనా బయటకు వెళ్ళి ధనమును సంపాయించుకొని వచ్చి మిమ్ములను పోషిస్తానని వాగ్దానము చేశాడు. అక్కడ నుండి బయలుదేరాడు. ఉపమన్యుడు అనే గురువు దగ్గరకు చేరాడు అతను మహాపండితుడు. నిగర్వి. ఆదర్శప్రాయముననందించే మహానుభావుడు. ఈ విద్యార్థి వచ్చినట్టు గమి నాయనా తప్పక లోపలకు వచ్చి ప్రవేశించమన్నాడు. అతని యొక్క విద్యాశక్తులకు చాలా ఆనందించాడు. ఇతను రావటానికి కారణమేమిటని ప్రశ్నించగా యితను ఆర్థిక యిబ్బందుల వల్ల, నా కున్న విధములైన ఆర్థిక బాధలతో వచ్చానన్నాడు. అప్పుడు నాయనా నా దగ్గర వున్నది విద్య. నేను ఆర్థికముగా సహాయము చేసేవాడను గాను. నా వెంట రా. కాశీరాజు దగ్గరకు వెడదాము, కాశీరాజు విద్వాంసులను పోషించి, వారి స్థితిగతులను తాను గౌరవించి, వారికి తగిన సహాయము చేస్తాడు. అతను చాలా త్యాగి. అలాంటి మహారాజు దగ్గరకు వెడదాము రమ్మన్నాడు. నీకు భూరి విరాళాన్ని అందిస్తాడని చెప్పాడు. సరి. పట్టలేని ఆనందముతో ఆ ఉపమన్యుని జతలో కాశీరాజు దగ్గరకు పోయాడు. కాశీరాజు ఉపమన్యుని వెంట శిష్యులను గౌరవించి, ఆనందించి వున్న ఆసనాన్ని చేకూర్చాడు. ఒకరిని ఒకరు Introduce చేసినట్లు యీ యొక్క విద్యార్థి యెవరు, యీ విద్వాంసుడు యెవరు అని Introduce చేసుకుంటూ వచ్చాడు కాశీరాజు. ఇతడు ఒక పండితుడని గార్గ్యని గురించి చెప్పాడు. అతనికి వినయముతో నమస్కరించి అతనికి ఆసనమిచ్చాడు. మీరు వచ్చిన కారణమేమిటి అని ప్రశ్నించాడు మహారాజు. అతను యేమి చెప్పలేకపోయాడు గార్గుడు. ఉపమన్యుడు కాశీరాజుకి చెప్పాడు. అతని

పరిస్థితి చాల హీనస్థితిలో వుంది. గొప్పపండితుడు కాని తల్లితండ్రులను పోషించే శక్తిసామర్థ్యము లు లేనివాడుగా వుండటంచేత అతనికి యేమైనా ఆర్థికముగా మీరు సహాయము చెయ్యాలన్నారు. ఆర్థిక సహాయము అని ఉపమన్యుడు చెప్పగనే యితనికి యెక్కడలేని గర్వము వచ్చేసింది. నేను ఆర్థికము కోసము రాలేదు. పోయినది ఆర్థికము కోసమనే మీతో వాదోపవాదము వేయటానికి వచ్చినన్నాడు. అహంకారము అనే సర్పము బుసలుకొడుతూ కోరలువిప్పుకుంటూ వచ్చినట్టుగా యీ అహంకారము అతనిలో నుంచి మరింత అభివృద్ధి చెందుతూ వచ్చింది. భారద్వాజ ఆశ్రమములో గురువుకి యిచ్చిన వాగ్దానము వేరు. కాని యిక్కడ తల్లితండ్రులకు యిచ్చిన వాగ్దానము వేరు. తిరిగి కాశీరాజు దగ్గరకు వచ్చి రెండు వాగ్దానములు వుల్లంఘించి తాను తిరిగి అహంకారము తోనే ప్రవర్తించ టానికి పూనుకున్నాడు. కాని ప్రక్కనే వున్న ఉపమన్యుడు శాంతింపచేస్తున్నాడు. 'నాయనా యిది మంచి దికాదు. మహారాజు గొప్పపండితుడు. అతనితో నీవు వాదోపవాదాలు వేయటం యే మాత్రం అర్హుడ వుకాదు అని అతనికి యెంతో సమాధానము చేస్తూ వచ్చాడు. కాని అతనియందు వుండినది పవిత్రమై నవిద్యకాదు. కేవలము అపవిత్రమైన విద్య. ఆడంబరమైన విద్య. కుత్రిమమైన విద్య వుంచుకోటం చేతనే యీవిధమైన గుణములంతా అతనిలో ఆవిర్భవిస్తూ వచ్చాయి. విద్యాదదాతి వినయం అన్నాడు. విద్యకు వినయమే భూషణం. కాని కాశీరాజు చాలా వినయవిధేయతతో నాయనా! నీతో నేను వాదించటానికి నేను సిద్ధముగా లేను. నీవు వాదించాలని అని పూనుకొన్నప్పుడు నేను వెనుకంజవేయటం నాకు న్యాయంకాదు. అయితే రేపు ఉదయం ఏడు గంటలకు వచ్చి నీవు వాదన లో సమావేశములో పాల్గొనమన్నాడు. కానీ ఆత్మశాస్త్రమనే దానిని గురించి కాశీరాజు ప్రశ్నవేశాడు. వీసెసరికి దానికి జవాబు కనుపించలేదు. దీనితో తాను చాలా పరాభవము పొందాడు. మానవత్వ మనగా కేవలము శరీరము, మనసు, బుద్ధి, యింద్రియములు మాత్రమే కాదు. ఈ అన్నింటిని ఆవరించి న అధికమైన స్థానము ఒకటున్నది. దానివలనే యివన్నీ కూడను పని జరుగుచున్నది. ఆత్మయే దీనికి మూలాధారము అనే ఆన్సరు లోపల తాను సరైన ప్రశ్న వేస్తూ వచ్చాడు. తాను మరింత బోధించా డు. నాయినా! ప్రపంచమంతా అద్దము వంటిది. ఈ అద్దము నీ ముఖము ముందు పెట్టినన్నంత వరకును నీ ప్రతిబింబము అందులో కనుపిస్తుంది. కాని అద్దమును ప్రక్కను పెట్టేస్తే నీ ప్రతిబింబ ము కనుపించదుగానీ బింబము మాత్రము పోదు. అదే రీతిగా నీ దేహము కూడను ఒక అద్దము వంటిది. ఈ దేహములో కనుపించే జీవతత్వము ఆత్మయొక్క ప్రతిబింబమే. దేహము పోయినా కూడ ను ప్రతిబింబము పోయిందిగాని, బింబము వుంటుందాది. నిత్యసత్యమైన ఆత్మతత్వము, అట్టి ఆత్మ తత్వమును గుర్తించుకోలేకుండా అవిద్యారూపమైన ప్రకృతి భావాన్ని నీవు భావించుకోటం యిదే పెద్దపొరపాటు అని మహారాజు అతనికి చక్కగా బోధించి అతనికి కావలసినది ఆర్థికమని యనేక విధములుగా మూటకట్టి అతనికి తల్లితండ్రులను పోషించుకోసం పంపించాడు. కాశీరాజు కూడను అతనిని ఆశీర్వదించి 'నాయనా నీ అహంకారము అధఃపతనము చేస్తుంది. ఈ అహంకారమునకు

214128708.

అవకాశము యేమాత్రము అందించవద్దు. ప్రకృతి ఆధారము చేసుకొని నివృత్తిలో ప్రవేశించమన్నాడు.
కనుక యీనాడు మనకు ఆత్మ లక్ష్యం నడక ప్రకృతి నడకగా వుంటుండాలి. ఈనాడు
విద్యార్థులంతా కూడను ప్రకృతి దృష్టి ఆత్మ నడక. ఎట్లా జరుగుతుంది. జరగటానికి వీలుకాదు.
పెద్దలు చెప్పిన యెవరైనా సరే మంచి మాటలు మనము శిరసావహించాలి. ఈ విధముగా తల్లి
తండ్రి గురువు దైవములయొక్క ఆజ్ఞలను శిరసావహించిన మానవునికి యేనాటికిని యే విధ
మైన యిబ్బందులను అతనికి తొందరలేదు. తాత్కాలిక ఆవేశముల చేతను, తాత్కాలిక బాధల చేత
ను యనేక రకములైన మాటలు మనము చెప్పవచ్చును. మనసు ఉందర్యానూడను కొన్నివిమష
ములను ముందు చెప్పాడు. ఏదో కొద్ది ఆవేశము చేతను, స్వామివారితో చాలా కాలమునుంచి పలక
రించలేదని, మాట్లాడలేదని బాధ చేత చెప్పినాను గాని, ఆ విధముగా చెప్పి ప్రామిస్‌లు యిచ్చిన వారు
ఒకరు కాదు యిద్దరు కాదు యింత మంది. కనుక నాకు ప్రామిస్‌లు యివ్వనక్కరలేదు. నేను ప్రామి
స్‌లు కోరటం లేదు. మీరు వచ్చిన పని పూర్తి చేసుకొని తిరిగి యిక్కడనుండి వెళ్ళిన తరువాత
గౌరవ మర్యాదలతో తల్లిదండ్రులను ఆనందపెట్టి వారికి తగిన ఆదర్శమును అందించటానికి
తగిన కంకణము కట్టుకోటమే నాకు ఆనందము.

జీవితము యొక్క రహస్యాన్ని గుర్తించండి మొదలు. ఈ మంచి మాటలనేది
ఒక్కడే discrimination యేది మంచి యేది చెడ్డ అనేదానిని చక్కగా విచారించండి.
అయితే యీనాడు మానవుడు యే విధమైన విచారణాశక్తికి యేమాత్రము ప్రయత్నించటం
లేదు. బయటి మనుష్యులు నీ శ్రేయస్సు కాని వి చెప్పినప్పటికి వాటిపైన యెక్కువ అభిలాషను
అభిరుచిని అభివృద్ధి పరచుకొంటారు. ప్రేమతో మీ శ్రేయస్సును గోరి చెప్పేటి వాక్యములు మీకు
కొంచెము కష్టముగా కనుపిస్తూ వుంటాయి. అక్కడే నీవు విచారించవలసినది. ఎవరు చెప్పినది నా
శ్రేయస్సు. ఎవరు చెప్పినది నా ప్రేయస్సు. ఎవరు చెప్పినది నా యొక్క అభివృద్ధికి మూలాధారము. ఎవ
రి మాటలను మనము పాతము చేస్తున్నాము అనే విచారణ మనము చెయ్యాలి. డాక్టరు పేషంటు దగ్గర
కు వచ్చి నాయనా! నీ రోగము నివారణ కావాలంటే యీ పథ్యము నీవు పాటించాలి. అది తినకూడదు యిది
తినకూడదు అని చెప్పినప్పుడు డాక్టరు పైన కొంత వరకు పేషెంటుకు కష్టము కలుగుతుంది. కాని
ఒక మిత్రుడే వచ్చి ఆ డాక్టరు మాటలు యేమిటి నేను అన్నీ తెచ్చి పెడతాను నీవు అన్నీ భుజించు నీ
ఆరోగ్యము బాగైపోతుంది అని ఆరోగ్యానికి భిన్నమైన పదార్థములు అతని ఆరోగ్యమును మరింత పాడు
చేసే ఆ మిత్రుని మాటలే తియ్యగా వుంటాయి. చెడు పు చేసేవారి యొక్క మాటలు తియ్యగా వుంటా
యి. మంచి కోరే వారి మాటలు కొంచెం కఠినముగా వుంటాయి. కాని అవి తాత్కాలిక ముగా కఠినము
గా వుండినప్పటికి అవి కూడను మధురమైనవే. ఒకే జలము లోకమలము పుట్టింది, జలగ పుట్టిం
ది. కాని జలగ మనిషి నికలుచుకొని రక్తాన్ని పీల్చివేస్తుంది. కమలము హృదయానందమును
అనుభవింపజేస్తుంది. ఉత్పత్తిస్థానము ఒక్కటే అయినప్పటికి వాటి యొక్క స్థితిగతులు వేరే

214128709

వేరేవుంటున్నాయి. ఒకటి ఉపకారి. వేరొకటి అపకారి. ఈ రెండింటి యొక్క విచారణాముల్లో కొంతవరకు అభివృద్ధికావాలి.

కానియీనాడు యీ విచారణాశక్తి అనేది స్థంభించిపోయింది. కేవలము యింత్రియాలకు మాత్రమే అవకాశమునందిస్తున్నారుగాని, తెలివితేటల వరకు దానిని పోనివ్వటంలేదు. స్వామి యేదికోరినా, యేదిచెప్పినా, యేదిచేసినా మనమంచికోసమేగాని స్వామికి యేనాడు యెక్కడ కూడను స్వార్థమునేది లేదు. కాని యిట్టి సత్యాన్ని మీరు అర్థం చేసుకోటంలేదు. అర్థము చేసుకోలేకపోవటం చేతనే అనర్థములచేత అపార్థములో బయలుదేరి మరు కొంతవరకు దురవస్థల పాలౌతున్నారు. ఇలాంటి మాటలు యెవరిని విత్తిగా చెబుతున్నాను. చెప్పినది వినకపోటము చేతనే యనేక కష్టాలను గురౌతున్నారు. మన Institute యే ఆశతోగాని, యే యొక్క ఫలితముతోగాని మేము ఆశించి స్థాపించలేదు. ఈ విద్యార్థులు యే పదిమందైనా మంచివారు చిక్కితే జగత్తునకు ఆదర్శముగా నిరూపించవచ్చు అనే ఉద్దేశ్యముతో విద్యలనే పేరుతో మీ వ్యక్తులు యెక్కడను తప్పించుకొని వినయ విధేయతలను నేర్పితద్వారా జగత్తుకు ఆదర్శవంతముగా నిరూపించాలని నా యొక్క సంకల్పము.

ఏ తల్లికిని మీపై యింత ప్రేమ వుండదు. అంత వెయ్యి తల్లుల ప్రేమగా చూస్తూ వుండేది. ఒక చిన్న ఉదాహరణము నిన్ననే జరిగింది. మీరు యోచించుకోవచ్చు. సాయంకాలము నేను భజనకు వచ్చేముందుగానే Dr చారి కాచుకున్నాడు వరండాలో. తక్షణమే Dr చారి వచ్చి స్వామి చాలా డేంజర్ కేసు ఒకటుంది అన్నాడు. ఏమి టూ కేసు అన్నాను. Severe heart attack అన్నాడు. ఇంక 10 నిముషాల్లో లేక అరగంటలోపు టైము. అంత తప్పయిక బ్రతకటానికి వీలులేదు అని చెప్పాడు. నేను సరిగా టెస్టు చేశావా అన్నాను. ECG తీసుకొని వచ్చి ఆయన Dr Alreja అందరూ చూశారు. పల్సు పోయింది. 50/60 వచ్చింది. blood pressure. 120/80 వుండవలసింది 50/60కి దిగిపోయింది. డాక్టర్ నువ్వేమీ కంగారుపడవద్దు. పేషెంటుకు యిట్లాంటివంతా చెప్పకూడదు. నువ్వు వూరకే వుండని నేను మెత్తగా అట్లా వెళ్లి నడచుకొని పేషెంటు రూముకి అట్లా వెళ్లిపోయినాను. ఆ తల్లిని నేను చూస్తున్నప్పుడు చాలా వీక్‌గా వుంది. ఎవరైనా జనాలు వస్తారని నేను ప్రభాకర్‌ని వెంట తీసుకుపోయాను. కన్నులు మూసుకుంది యే చలనము లేదు. ఆమె తలపట్టుకుని చూస్తున్న సమయములో పల ఆమె కుమారుడు కుమార్ యీ భజనలో మాతపితాలని ఒక పాట పాడుతున్నాడు. అది తక్షణమే నాకు అక్కడ చెవిలోకి వినిపించింది. యీ తల్లిని సాయితల్లిని తలచుకుంటున్నాడని నాలో తక్షణమే మనసు పారింది. నీరు తీసి ఒక టంబ్లరులో పోసి ఆమె నోట్లో పోశాను. ఎలాంటప్పుడు పోస్తారు నీళ్లు. మీరు బాగా అర్థము చేసుకోవచ్చు. అంత్యస్థితిలో పోస్తారు. నేను నీళ్లు పోయటం చూసి ఆమె భర్త కంగారుపడి పోతున్నాడు యింకేమైనా వెళ్లిపోతుందేమోనని. ఆయనకు ధైర్యం చెప్పాను. నువ్వేమీ యోచన పెట్టుకోకు. చక్కగా వుంటుంది. నువ్వు బాధపడకు అని చెప్పాను. ఎంతమంది బంధువుల్లో, యెంతమంది యెవరు యేవి

21412870

ధముగాను ఆమెను ఆదుకునేవారులేరు. ఒకసాయి మాత మాత్రమే పోయి ఆమెను ఆదుకుంది. రెండవసారి రాత్రికి నేను వెళ్లాను చూచాను. తెల్లవారిపోయాను. ECG తీసారు. చిన్నకనుపించని దోషము ECG లో యేరోజు లేదు. Normal లో వుంటున్నాది. 130/80 blood Pressure. 80 పల్సు. అన్నీ perfect normal గా వుంటున్నాది. Dr Ahuja, Chari వచ్చేసి యేమిటది మాకు చాలా ఆశ్చర్యముగా వుంటుందాది అన్నారు. ఇదాను వృా ఆశ్చర్యవ ఎలో నే వుంటున్నావా యిదినాకు సహజము, నీకు ఆశ్చర్యము అన్నాను.

ఆ విధముగా రక్షించటముగాని, శిక్షించటముగాని యెంతదయతోనో, యెన్నివిధములైన ప్రేమతోనో వుండే సాయితత్వాన్ని మీరు చక్కగా గుర్తించటంలేదు. చెప్పినట్టు వినినప్పుడు యెంతైనా బాగుపడుతారు. ఈమెకే నేను మూడు సంవత్సరములముందు చెప్పాను. నీకు heat యిదిగా వస్తుందాది. యింకే విధముగాను శ్రమపడకూడదు. వంటలు చేయకూడదు. స్వామి బాగున్నాను. స్వామి యేదో చెబుతున్నాడని ఆమె వంటలు చేయటము, తిరగటం యీవిధముగా జరుగుతున్నది. నేను చెప్పిన మాట వినలేదు. అదేవిధముగనే నేను యెంతమందికో యిది చేయరాదు అని చెబుతున్నాను. కాని చెప్పినట్టు నడచుకోటంలేదు. తర్వాత దాని బాధలు వారు అనుభవిస్తూవుంటారు. అప్పుడు నాలో నేను యేమిటిరా యెంత చెప్పినప్పటికీ వారి క్షేమాన్ని వారి అభివృద్ధిని, వారియొక్క ఆనందాన్ని అనుసరించి నేను యెంత బోధించినా దానిని వారు అర్థముచేసుకోటంలేదే అని నాకు బాధ. పోనీ నాకోసం నేనేదైనా చెబితే మీరు అనుసరించనక్కరలేదు. కానీ మీరు narrow mind. సంకుచితమైన భావాన్ని మీరు అనుసరిస్తూపోతుంటారుగాని విశాలమైన భావాన్ని మీరు యేమాత్రంకూడను అర్థంచేసుకోటంలేదు. కనుకనే మంచిమాటలు వినటమనేది మానవుని యొక్క ప్రాణము. ఎవరు చెప్పినప్పటికిని మంచిమాటలు మనము వినాలి. విని ఆచరించటానికి ప్రయత్నించాలి.

జీవితము నీటి బుడగ వంటిది. మనము తలచుకుంటూ వుంటూ వుండినట్టే యెప్పుడు పోతుందో యేమో. అలాంటి అనిత్యమైన జీవితంకోసమని నిత్యసత్యమైన జీవితాన్ని మనము యెందుకు అనుభవించకూడదు. కనుక మాటలు యెవరైనా గురువులు చెప్పినా లేక యింకెవరైనా పెద్దలు చెప్పినా స్వామి చెప్పినా మంచిమాటలు మీరు చక్కగా అనుసరించి దానిని మీరు ఆచరణలో పెట్టటానికి ప్రయత్నం చేయండి.

భజనలు చేస్తున్నారు. మీకందరికి స్వామిపైన ప్రేమ వుంది - భక్తి వుంది. కాని యీ ప్రేమ, యీ భక్తి యెట్లా వుండాలి అనేది మీకు తెలియటంలేదు. ఈ ప్రేమ అనేది స్వార్థమైనదిగా వుండకూడదు. ఏమైనా జరగనీ యీ ప్రేమను ప్రేమగానే పెట్టుకోవాలి.

కూటికి లేక కష్టముల్ కోటికి వచ్చినన్
ఆలుబిడ్డలు కాటికి నేగినన్, సంపదలు కూలినన్
తీరని రోగములు ప్రాప్తియైనను

ఎలాంటి పరిస్థితి యందైనప్పటికి మనమనస్సు ఒకే రీతిలోవుంటుండాలి. కాని యీనాటి పరిస్థితి యెలావుందంటె కష్టములు, నష్టములు, దుఃఖములు వచ్చేస్తే వేరుగా మారిపోతుంది. సుఖములు ఆనందములు, సంతోషములు లభిస్తే మరొక రీతిగా మారిపోతుంది. ఈవిధముగా చలించేవి భక్తి అనిపించుకోదు. ఇవన్నీ ప్రాకృతమైన మార్పులు. ఇవన్నీ యేనాటికైనా కదలిపోయేవే. కదలే దానినిమిత్తమై నేను పరమాత్మను ప్రార్థించుటము లేదు. నా ఆత్మానందనిమిత్తమైనేను ప్రార్థిస్తున్నాను. ఈవిశ్వాసమును మనము ధృఢముగా తీసుకోవాలి.

మీరు ప్యాసైన తరువాత పెండిండ్లు చేసుకోకూడదనిగాని తల్లితండ్రులదగ్గరకు పోకూడదనిగాని, యింకేవిధమైన ఉద్యోగాలు చేయకూడదనిగాని, యేనాడు నేను యెవరిని కోరలేదు. చెప్పలేదు. కాని యీపిల్లలలోపల కొన్నివిధములైన దుర్భావములు, దుర్బుద్ధులు, దురాలోచనలు కలుగుతుంటాయి. కొంతమంది స్వామి ప్యాస్ అయినప్పటికి నేనుపోనేపోను యిక్కడే వుంటుండి స్వామిసేవ చేసుకుంటాము అని యిప్పుడు సుందరయ్యరు చెప్పినట్లుగా చెబుతారు. తదుపరి యేమి చేస్తారు. యీప్యాసైన తక్షణమే యింకముందుకు చదివే అవకాశము లేకుండా వుండినప్పుడు పిల్లలు పిల్లలుగా నేస్వామి దగ్గర వున్నట్లుగా నటిస్తారు. ఎంతకాలమైనా యిక్కడ వుండటానికి వీలు కాదుకదా అని తల్లితండ్రులకు జాబు రాస్తారు. ఏమని నాన్నా నాకు వళ్లుసరి లేదని యీవిధముగా ఆవిధముగా ఒకజాబు రాస్తే నన్ను యిక్కడనుంచి స్వామి పంపిస్తాడు అని యేదో ఒకవిధమైన కృత్రిమమైన ప్లానులు వేసి తల్లితండ్రుల దగ్గరనుంచి జాబులు తెప్పిస్తారు. ఇది చాలా తప్పుపని. ఇది దైవద్రోహము. నన్నడిగి ఆనందముగా వెళ్లవచ్చుకదా. కనుక మీరు పెడమార్గం పట్టనక్కరలేదు. మీరు పోవాలంటె నేనుయేనాడు అడ్డు చెయ్యను. లక్షణముగా మీరు బయటకుపోయి, యీవిధమైన వాతావరణము బయటకూడను మీరు అభివృద్ధిగావించాలి. కాని మాటలు మాత్రము చులకనగా వుపయోగపెట్టకూడదు. అన్నింటికి ని ప్రామిస్. ప్రామిస్. దీనిలో విలువయేమిటని మీరు గుర్తించటంలేదు. ఎవ్వరు ప్రామిస్ యివ్వనక్కరలేదు. మీరు వచ్చిన దివిద్యకోసం. చక్కగా చదవండి. చక్కని మార్కులు తెచ్చుకోండి. మన Institute లోపల 'O' grade తెచ్చుకొని చక్కని పేరుతో వాప్పలులో వున్నంత వరకు మంచి నడతతో జీవించండి. తరువాత మీరు యెక్కడికి పోవాలన్నా, యేమిచేసుకోవాలన్నా తల్లితండ్రుల ఆజ్ఞను శిరసావహించి మీనిండు జీవితాన్ని సాగించుకోండి. అంతేగాని యీవిధమైన వికారములు వేలోబయలుదేరి వికృతమైన మార్గాన్ని అనుసరించండి. కనుక మీరు మంచిగా చదివిమంచినడతను యిక్కడవుండినా యెక్కడవుండినా discipline discipline గా పెట్టుకోండి.

మొన్న ఆరునెలలకుపూర్వము holidays వచ్చాయి ఒకనెల. ఇక్కడవుండినప్పుడు మీరు యెట్లా వుండినారు. ఇక్కడనుండి వెళ్లేటప్పుడు మీరు యెటువంటి మాట యిచ్చారు. కానీ అక్కడకుపోయినతరువాత యేరీతిగా ప్రవర్తించారు. ఎవరిమనసుకువారే

సాక్షి. అన్నీ విరుద్ధమైన మార్గములలో అనుసరించారు. ఇలాంటి సమయములో పలసేను మాటాడి ప్రయోజనమేమి. నేను మాటాడితే మరు తిరిగి ప్రామిస్‌లు యిస్తారు. ఆప్రామిస్‌లు తిరిగి మిస్ అవుతాయి. ఈ విధముగా రావటము పోవటం యీవిధమైన దాంట్లో మాటలతో ప్రయోజనము వుండదు. కనుకనే మీరు మంచిగా వుంటుండి యిక్కడనుండి వెళ్లిన తరువాత కూడను మనయొక్క Institute discipline ను మీరు అనుసరిస్తుంటే అదే నాకు సంతోషము. నాకు మరు వేరే ప్రత్యేకముగా సంతోషాన్ని అందించటానికి ప్రయత్నించనక్కరలేదు.

అయితే మహాత మిత్రులంతా వుంటారు. తల్లితండ్రులు వుంటారు. ఒరే యింతకాలము స్వామి యొక్క Institute లో చదివి వచ్చిన పిల్లవాడు యితనిలో యీ మార్పు యేమిటని సహస్ర నేత్రలతో చూస్తూ వుంటారు. అలాంటి సమయములో పలవారికి అరే యెడో అక్కడ వున్నంతసేపు అక్కడ నాటకం ఆడాడు. ఇక్కడికి వచ్చేసరికి పాత ఆట రోత ఆటగానే వుంటున్నాడి అనే భావము వారిలో రాకూడదు. ఎంతో మంది తల్లితండ్రులు వచ్చి నాదగ్గర చెబుతూ వుంటారు. స్వామి దగ్గర యిక్కడ వుండినంతసేపు బాగుండినారు. కానీ అక్కడను వచ్చిన తరువాత యింటికి కూడా సరిగా రావటంలేదు. ఆస్నేహితులతో తిరిగి బాలా పాడైపోతున్నాడు. తల్లితండ్రులు కూడా బాధపడుతుంటారు. అలాంటి బాధ స్వామికి ఆనందమవుతుందా చెప్పండి. మీరు యింతకాలము ఒక్క నయాపైసా తీసుకోకుండా వారికి తగిన సదుపాయములను యేనర్చి వారిని అన్నివిధాలా ప్రేమించి వారిని అభివృద్ధిగావించినప్పుడు మీరు కాలాన్ని, ధనమును మీపవిత్రతను అంతా పాడుచేసుకుంటున్నారే అనేదే స్వామికి బాధ. ఏవిషయములో చిన్నచిన్న విషయము కూడను జాగ్రత్తగా చూసుకుంటున్నాను. పాలు కొంచెం తక్కువైనా, పెరుగు నీళ్లయినా కూడను తక్షణమే విచారించి అదికూడను కొంచెం సరిచేయండి పిల్లలు పెరిగే పిల్లలు. ప్రోటీన్సు కావాలి అని అనేకరకాలుగా కూడను నేనే విటమిన్ బి కాంప్లెక్సు పిల్సు అన్నీ నేనే యిక్కడనుంచి పంపిస్తున్నాను. ఏ తల్లి చూచుకుంటుంది చెప్పండి. ఇంటిలో కూడను యిలాంటి పదార్థములు వండాలి. యే విధముగా వండారు అని విచారించాలి. కానీ ప్రతిమాటు విచారించుకుంటాను. దీనిపైన అయినా మీకు కృతజ్ఞత వుండనక్కరలేదా. చదువుకున్న విద్యార్థులకు కృతజ్ఞత లేకపోతే క్రూరమృగముల కంటె హీనమైపోతున్నారు. ఏదైనా దీనికి ఒక నయాపైసా యెక్కువ చేస్తే నేను యెంతో బాధపడతాను. ఆపిల్లలనుంచి తీసుకోకూడదు. మనమే యిచ్చేస్తాము అని ఆపిల్లలకు తిరిగి వెనుకకు యిప్పించి నేను యెంతో ఆదర్శముగా వారిని చూచుకుంటున్నాను. వారు చక్కని విద్యావంతులైపోయి బయట వున్న విద్యార్థులకు యీ విద్యార్థులకు చెప్పలేనంత భేదము మనకు కనుపించాలి. కొని కొంతమంది టీచర్సు కూడా చెబుతుంటారు, బయట విద్యార్థులకు మన విద్యార్థులకు చాలా భేదముంది అంటారు. కాని అంతటితో నాకు తృప్తి కావటంలేదు. ఇక్కడ వుండినంతకాలము discipline లో వుండినంత మాత్రమున ప్రయోజనము లేదు. జీవితమంతా యీ discipline మీ వెంట వచ్చే Shadow మాదిరి మనము అనుభవించాలి. నీవు యింటిలో వుండినా, మార్కెట్టులో వుండి

నా, మార్కెట్టులో వుండినా, బజార్లో వుండినా యెక్కడ వుండినప్పటికి నీ నీడ నిన్ను యే విధముగా అనుసరిస్తూ వస్తుందో discipline కూడా ఆ విధముగా వుండాలి. కనుక ముండే ముండే మతిర్ భిన్న. ఒక్కొక్క తల ఒక్కొక్క తల విడివిడిగా వుంటుంటాది. ఒక్కొక్కరి తలంపులు వేరుగా వుంటాయి. అది నాకు తెలుసు. అందరు సమానముగా వుండ ఎమనేది అది వీలే కాదు. నేను సమానముగా వుండమని కూడ కోరటం లేదు. చాల ప్రేమతో, భక్తితో సందరయ్య చెప్పాడు మేము ప్రామిస్ యిస్తున్నాం, మా పిల్లలంతా. తనది తాను యిచ్చుకోవచ్చుగాని అందరి responsibility తాను యెట్లా తీసుకోటానికి వీలవుతుంది. అతని మాటలు యెంతమంది వింటున్నారు. నా మాటలే వినటంలేదు. యీ సుందరయ్యర్ మాటలు వింటారా? కనుక యెవ్వరు కూడను యీ విధమైన జవాబుదారీ తీసుకోటము సరైనది కాదు. ఎవరి వారికే వదలిపెట్టండి. వారి వారి ప్రాప్తానుసారంగా జరుగుతుంది.

మానవత్వములో వుండినది ఒక భిన్నత్వములో కూడిన యేకత్వము. కాని ప్రకృతి దృష్టిలోపల, యీ ప్రవృత్తి దృష్టిలోపల భిన్నముగానే కనుపిస్తుంటాయి. ఒక ఆధ్యాత్మిక దృష్టిలో తప్ప మిగతా దృష్టిలో యేకత్వము కాదు. అధ్యాత్మిక విద్యా విద్యానామ్ అన్నది భగవద్గీత. అనగా యేమిటి నేను విద్యలో కూడను ఆధ్యాత్మిక విద్యను నేను అన్నాడు. ఈ ఆధ్యాత్మిక మార్గములో ఆరితేరిన మహర్షులు పుట్టిన పవిత్రమైన భూమి భారత భూమి. ఈ భారత దేశమునకు ఆధ్యాత్మికము చేతనే యీ గౌరవము యింత అభివృద్ధి అయింది. భగవద్రతి కల్గిన దేశము కనుకనే యిది భారత అని పేరొచ్చింది. కనుక అలాంటి భారత దేశములో పుట్టిన మనము, మన యొక్క యేకత్వాన్ని చక్కగా అభివృద్ధి పరచుకోటానికి ప్రయత్నించుకోవాలి. కుమారుడు యెక్కడైనా జారిపడినప్పుడు కాలు విరుగుతుంది. కుమారునిపై తల్లికి చాలా ప్రేమ వుంటుంది. కాని నా కుమారునికి కాలు విరిగిందే అని అమ్మ కట్టుకట్టుకోటానికి వీలులేదు. కుమారుడే కట్టుకట్టుకోవాలి. ఎవరి ఆకలికి వారే భుజించాలి. కాబట్టి యెవరి భక్తిప్రపత్తులు వారినే పోషిస్తుంది కాని ఒకరి వల్ల ఒకరికి భక్తిప్రపత్తులు పోషించుట యిది సాధ్యము కాదు. కనుక యేది చెప్పినా మీ మంచి కోసం చెబుతున్నారనే విశ్వాసము అభివృద్ధి పరచుకోండి. నా నిమిత్తమై నేను యే నాడు కూడను ఆశించటం లేదు. నా కోసమే ఆశిస్తే యిన్ని కోట్లు ఖర్చుపెట్టి యిన్ని భవనాలు కట్టి యిన్ని విధాల మిమ్మల్ని పోషించటానికి యేమి కావాలి. ఇది నాకవసరమే లేదు. వేరు వేరు దేశాలనుంచి భక్తులు కుప్పలు కుప్పలు వచ్చిపడుతున్నారు. మీకిచ్చిన కాలములోపల ఒక అణుమాత్రమైనా వారికి అందించటం లేదు. ఒకతూరి వారిని పలుకరిస్తే యెంతో ఆనందమును అనుభవిస్తున్నారు. మీతో రాత్రింబవలు పలుకరించి, అన్ని విధాలా మిమ్మల్ని ఆదరించి, అన్ని విధాలా అనుకూలాలు చేసి యిన్ని చేసినందుకు దీనివల్ల యేమి ఫలితము వచ్చింది. కనుకనే మీతో కాలము గడపటం నాకు అంత సంతృప్తికరముగా లేకపోయింది. ఏదో కొంతకాలం వారిని కూడా ఫ్రీగా విడచిపెడదాం వాళ్ళ యొక్క ప్రాప్తానుసారం యెట్లా జరుగుతుందో అట్లా జరుగుతుందని వదలిపెట్టుకున్నాను. మీరు అనుకుంటారు స్వామికి కోపం యేమోనని. కాని బాధ వుంది. దేనికోసం అంటే నా మాట వినలేదని

అయ్యో దారి తప్పి పోతున్నారే. జీవితమంతా పాడు చేసుకుంటున్నారే, ఆదర్శవంతమైన దానికి విరుద్ధముగా నడుస్తున్నారే అని నా బాధ. ఎక్కడ వుండినప్పటికిని మన యొక్క హృదయానికి ఒకవిధమైన తృప్తిగా మనం నడచుకోటానికి ప్రయత్నించాలి.

ఇంకా కొన్ని విషయాలలో పలయూనాడు మీకు చెబుతున్నాను. వీళ్ళకి సీటు యివ్వటానికి వీలు లేదు. వీళ్ళకు మార్కులు సరిలేదు. వీళ్ళు examination బాగా రాయలేదని Registrar, vicechancellor కూడను దానికి అడ్డుపెట్టారు. లేదు. లేదు పిల్లలకు కూడా chance యిచ్చి చూడాలి. అలాగ వారికి స్వాతంత్ర్యము యిచ్చి ఒకతూరి పరీక్షించాలి. అట్లా వుండకూడదని అందరికి నేను సీటు యిస్తూ వచ్చాను. కానీ వారు సరైన రీతిలో వుండటం లేదు. ఇన్నివిధములుగా వారిని ఆదరించి వారి అభివృద్ధిని ఆశించి యింత చేస్తున్నప్పటికిని వారికి మానవత్వముందా లేక దానవత్వమేమి వుంటుండాదా లేక పశుత్వమనేది వుంటున్నాదా అనే సందేహము యేర్పడుతున్నాది. ఆకారము మానవాకారముగా వుంటున్నదే కాని నిజముగా నా దృష్టిలో వీరంతా పశువు యొక్క భావాలు కలిగి వున్నారు. ఏవరిని చూచినా గానీ లౌకికమైన భోగభాగ్యములు లౌకికమైన ఆనందాలు మేమంతా ప్రయాణము చేస్తున్నామే గాని దివ్యమైన యిలాంటి అవకాశము లభించిందే దీనిని మనం సార్ధకం గావించుకుందాం అనే వుత్సాహము, ఉల్లాసము వారిలో కన్పించటం లేదు. కానీ విద్యార్థులారా! మానవజన్మము యెప్పుడంటే అప్పుడు వచ్చేది కాదు. మానవజన్మము చాలా దుర్లభమైనది. తిరిగి వచ్చే జన్మము యే జన్మము వస్తుందో మనకు అర్థము కాదు. తెలీదు. ఇప్పుడు ప్రాప్తించిన మానవ జన్మాన్ని సార్ధకముగా వించుకొనటానికి ప్రయత్నించండి. ఇహములో జీవించటానికి యిహ విద్యలు నేర్చుకోండి. పరతత్వములో శాంతిని పొందటానికి పరవిద్యను కూడను మీరు అభ్యసించండి. ఇదే మనకు నిత్యము కాదు. ఇదే మనకు సత్యము కాదు. ఇప్పుడు లోకములో వుండినంతవరకు యీ విద్యలు మనము అభ్యసించవలసినదే. తద్వారా మన జీవితాన్ని మనకన్న తల్లితండ్రుల యొక్క జీవితాన్ని కొంతవరకు పోషించవలసినదే. ఇది బాధ్యత. పాపానికి గురికావద్దండి. చేయరాని పనులు మనము చేయకూడదు. చనరాని ప్రదేశములో మనము చనకూడదు. ఇతరుల యొక్క జీవితాన్ని పాడు చేయటానికి మనము ప్రయత్నము చేయకూడదు. మనకు మనము పాడైనా మంచిదే కాని మన ద్వారా మరొక జీవితాన్ని పాడు చేయకూడదు. తల్లితండ్రులు యెంతో కొండంత ఆశలు పెట్టుకొని మిమ్మల్ని యిక్కడకు పంపిస్తూ వచ్చారు. వాళ్ళ మనసుకు బాధను కలిగించకూడదు. వారికి తగిన సంతోషాన్ని అందించటానికి ప్రయత్నించండి. ప్రారంభములో నేను చెప్పినట్లుగా మాతృదేవోభవ పితృదేవోభవ, ఆచార్యదేవోభవ. దైవానికి ద్రోహము చేసినా పరవాలేదు. కాని తల్లితండ్రులకు ద్రోహము చేయకుండా చూచుకోండి. దైవమైతే క్షమించటానికి అవకాశముంటుంది. కానీ తల్లితండ్రులు క్షమించే శక్తిమంతులు కాదు. ఏదో తెలిసో తెలియకో జరిగిపోయింది జరిగిపోయింది. ఇంక ముందుకైనా సరైన మార్గమును మీరు కొంతవరకు అనుసరించి తద్వారా భవిష్యత్తుకు తగిన రాజబాటను మీరు వేసుకోండి.

214128715

కొన్నిరకములైన తుచ్ఛభావాలంతా యీవయసులో వస్తుంటాయి. మీరువేరుగా భావించవద్దండి. దీనికి కొన్నిచిట్కాలు కూడా అనుసరించవలసినమార్గాలుకూడాకొన్నివుంటున్నాయి. మనము తలయెత్తుకొని అటుయిటు నడచినప్పుడే మనలోపిచ్చిభావాలు, కొన్నిరాకూడని తలంపులు ప్రవేశిస్తూవుంటాయి. మీరుచక్కగాపరీక్షించి చూడండి. మీరునడచేసమయములో మీచూపు సంతాక్రిందికి చూచుకుంటూ మీరుపొండి. మీరెంతో అభివృద్ధిలోకివస్తారు. దీనిలో కొన్నిఅనుకూలాలు, కొన్నిసహాయాలు యిందులో యేర్పడుతూవుంటాయి. వుపకారములుకూడను చేస్తుంటాము. క్రిందచూసుకుంటూపోయేసమయములో అక్కడ ముండ్లుయింకేమైనా మనను బాధించేవికొన్ని వుండవచ్చు. వాటినితీసిమనవులుప్రక్కనపెట్టవచ్చు. తద్వారామనము యితరులకువుపకారము చేసినవారమవుతాము. రోడ్లనుకూడను పరిశుభ్రము చేసినవారమవుతాము. పిచ్చిభావాలకు అవకాశములేకుండావుంటుంది. ఎప్పుడూ యిటో చూస్తూపోవటంచేత ఆతలంపు, యీతలంపు చూచి దాని తలంపులంతా మతలలో ప్రవేశిస్తాయి. కనుక దిగువచూపుచూస్తూరండి. మీకందరికి బాగా తెలుసు, గ్రద్దకు రెక్కలుంటున్నాయి. కానీ చాలాఎత్తైనప్రదేశంలో సంచరిస్తున్నదృష్టిక్రిందకేపెట్టుకొనివుంటుంది. రెక్కలువున్నపక్షిఆకాశములో యెగురుతూకూడను దృష్టిక్రిందవుండినప్పుడు భూమిపైనసంచరించేవానికి భూమిపైనదృష్టిలేకపోతే యెంతభ్రష్టుడౌతాడు చెప్పండి. మీకందరికి బాగాతెలుసుటౌన్లో సంచరించేపిల్లలు. మోటారుసైకిలుపైనో, సైకిలుపైనో, కార్లలోనో ప్రయాణములుచేస్తూపోతుంటారు రోడ్లలో. కానివీరిదృష్టియెక్కడవుంటుంది సినిమావాల్ పోస్టులపైన అక్కడయిక్కడదృష్టివుంటుంది. దానివలన accidents యెక్కువజరుగుతున్నాయి. ఈప్రమాదాలకి మూలకారణము అదే. ఇది వినయానికి ఒకచిహ్నము. వివేకబుద్ధిపోషించుకోటానికి మార్గము. పరోపకారమునకుయిదిసరైన తలంపు. కనుక మనలో యిలాంటి దుర్భావములంతాప్రవేశించకుండా వుండటానికి ఒక ఆధారము.

ఇంతేకాకుండామాటలు. మనము యెంతవరకు అవసరమో అంతవరకు మాట్లాడాలి. మితిమీరి మాట్లాడటంచేత అనవసరమైన మాటలంతా యిందులోకిప్రవేశిస్తుంటాయి. వీటిలో వారి విషయము, వీరివిషయము అనేదంతాప్రవేశిస్తుంది. నీవిషయమేమిటో నీవు చూచుకో యితరులవిషయములో నీకేమిసంబంధము. ఈవిధముగాకొంతవరకునీవు మాటలను అదుపులో పెట్టుకుంటే యెంతైనా నీతలంపులు కూడను ఉన్నతమైనతలంపులు అభివృద్ధిఅవుతాయి. మనముయెప్పుడుకూడను మంచిమాటలువినటానికిప్రయత్నించాలి. మంచిమాటలుచెప్పటానికిప్రయత్నించాలి. మంచివిషయములను చూడటానికిప్రయత్నించాలి. అప్పుడే మనలో మంచిభావములువస్తాయి. చూసేది చెడ్డది. మాటాడేది చెడ్డది. యింకవినేదిచెడ్డది. తలంపులుమంచివియెట్లావస్తాయి. కనుక వీటిని పురస్కరించుకొనే మనతలంపులువుంటాయి. కనుక మీరు మాట్లాడటము, చూడటము మంచిగావుంటుంటే తలంపులు మంచివిగావుంటుంటాయి. తలంపులు మంచివిగావుంటే మనపనులుకూడామంచివిగావుంటాయి.

2/4/28/7/17

లోపలనవ్వు ప్రవేశించటానికి వీలులేదు అని కృష్ణుని కూడను దూరము వుండమని చెప్పేవాడు. కనుక యిట్యు గావుందని విడచేవాడుకాదు. తక్షణమే అక్కడ కూర్చునేది ఆనందముగా భజన చేసుకుంటూ. అప్పుడు pure చేసుకొనేది. అప్పుడు కృష్ణా యిప్పుడు శుద్ధమైంది. వచ్చి చేరిపోయిప్పుడు శుద్ధమైంది. తలుపులు తెరచుకున్నాను. అని యెంతో ఆవేదనగా ఆనందముగా పిలిచేవాడు. ఎప్పుడు మాలిన్యమైందో అప్పుడు తక్షణమే అది పరిశుద్ధము చేసుకోటానికి ప్రయత్నించాలి. మాలిన్యం, మాలిన్యం అంటే యిట్లాపోతుంది. మాలిన్యముపైన మాలిన్యం యిది అట్టుకట్టుకొనిపోతుంది. ఎప్పటికప్పుడు పరిశుద్ధము చేసుకుంటూపోవాలి.

భర్త, రాజుగారు వెళ్లినారు కదా అని రాణిగారు పద్మావతి దగ్గర కూర్చున్నారు. ఆ పద్మావతి కూడను పరమ భక్తురాలు. జయదేవునికి తగిన భార్య. అలాంటివారు లభించటమనేది అదృష్టము. భర్త మంచివాడైతే భార్యగయ్యాళికావచ్చు. భార్యమంచిదైతే భర్తక్రూరుడుకావచ్చు. కాని యిలాంటి దాంపత్యము అనేది అదృష్టముతో లభించేది. ఇటు పద్మావతి కృష్ణుని తలుచుకుంటూ తనయొక్క పతి చేసేయొక్క చేష్టల లోపల తాను కూడ యింతటి ప్రాప్తి నాకు లభించలేదే అని తనలో తాను కంటతడి రలుకార్చుకుంటూ యెంతో ఆనందముగావుండేది. ఈ లోపల ఒక మనిషి పరుగెత్తి వచ్చాడు. అమ్మా అమ్మా అన్నాడు. రాణి తలయెత్తి చూచింది. పద్మావతి యేమాత్రము తలయెత్తి చూడలేదు. ఆమెయొక్క యేకాంతమునకు, ప్రశాంతికి భగవంతుని. కలిగించకూడదు అని మెత్తగా అతనిని విచారించింది. పద్మావతి యొక్క అన్నగారు heart attack లో మరణించినారు. కనుక అతనిని చితిపైన పెట్టినారుట వదినగారు ఆ చితిలోపల సహగమనము చేసుకుంటున్నారు. ఆనాడు telegrams యీ post యివన్నీ లేవు. కాబట్టి మనిషి తీసుకుపోవటంచేత ఆలస్యం అయిపోయింది. కనుక యీమెకు చెప్పటానికని వచ్చానని చెప్పాడు. ఇది చాలా అవసరమైన విషయమని చెప్పి పద్మావతిని లేపింది యీ రాణిగారు. ఆమె కన్నులు తెరచి చూచింది. ఏమి కావాలని అడిగింది. మీ అన్నగారు మరణించినారుట మీ వదినగారు సహగమనము చేస్తున్నారుట. మీరు తక్షణమే వెళ్లాలిట అని చెప్పింది. ఆమె చిరునవ్వు నవ్వి యెవరికి యెవరు అన్న. ఎవరికి యెవరు వదిన. దేహసంబంధముగా వుండవచ్చుగాని నాకు సంబంధము లేదు. ఏనాటికైనా వచ్చినవారు పోక తప్పదు. ఏదో ఒక కారణము వుంటూవుంటుంది. ఇది భగవంతుడు చేసే లీలలు. అంతేకాని దీనికి యేమాత్రము బాధపడటం లేదు. పోనక్కరలేదు అంది. తనను తెప్పించుకోవాలంటే ఒక పామునైనా పంపించి కరపించి అతని దగ్గరకు పిలిపించుకుంటాడు. ఏదైనా నాకు అవసరము వచ్చినప్పుడు ఎవరినో ఒకరిని పంపిస్తాను. student వుంటాడు. చిరంజీవి రావువుంటాడు. కుటుంబరావువుంటాడు యింకెవరినో పంపించి వాళ్లను తీసుకురండని చెప్పిపంపిస్తాను. అదేవిధముగనే భగవంతుడు తెప్పించుకోవాలనుకున్నప్పుడు ఒక పామునో తేలునో, heart attack నో పంపించి పిలిపించుకుంటాడు. తాను పిలుపించుకోనేదిగాని మనము పోవటానికి మనకే మాత్రము అధికారము లేదే. కనుక మనము దీనిగురించి విచారించనక్కరలేదు ఓహో యింత పెద్ద వేదాంతము అంతా వుంటుండాదే అని అనుకొని రాణిగారికి యీమెపైన కొంత

వరకు యిది నిజమా లేక stunt చేస్తుందా అని పరీక్షించాలని ప్రయత్నించింది. ప్రాణము పోయిన తరు
వాత వారిని కాల్చవచ్చు. ప్రాణముతో వుండిన మీవదినగారు అందులో పోయి కూర్చోవాలంటే యెంత త్యాగ
ము అన్నది. పద్మావతి చెప్పింది యిది త్యాగము కాదు. సాహసము. నిజముగా భర్త పోయినాడంటే భార్య
తక్షణమే తన ప్రాణం విడచాలి. అది సహజమైనది గాని యీ సహగమనములో పోవటము యిది సాహస
ము. స్త్రీ సాహసమిది. ఇది సరియైనది కాదు అని చెప్పింది. అప్పుడు ఆమె యీవిధంగా అందికదా యీమెను
పరీక్షిద్దామని కొంత దూరము పోయి వచ్చి అమ్మా జయదేవుని పులి కరచి యనేక విధములుగా బాధ
పడినాడు అని చెప్పింది. అహా జయదేవుడు పోయాడా అని చెప్పింది. తక్షణమే ప్రాణం విడచింది. రాణీ
గారికి కంగారు బయలుదేరింది. ఏదో నేను పరీక్ష చేయటానికి యీవిధముగా ప్రయత్నము చేస్తే
యింత ప్రమాదము సంభవించిందే అని చాలా బాధపడింది. కొంతసేపయ్యేటప్పటికి జయదేవుడు
రాజాగారు యింటికి వచ్చారు. అప్పుడు రాజాగారిని ప్రత్యేకముగా పిల్చి నేను చేసిన యీపాపానికి నేను యమా
త్రము సహించుకోలేను నా శరచ్ఛేదము చేయండి అనింది రాణీగారు. నీ భావాలు నీవు మార్చుకోవాలి గాని
పరీక్షించటానికి ప్రయత్నం చేయటం మూర్ఖత్వము. స్త్రీ హత్య మహాపాతకం కనుక నీ ముఖము చూడను
నాకు నేను ప్రాణము తీసుకుంటానన్నాడు. ఇలాంటి భార్య వుంటుండి ప్రయోజనమేమిటని, యీ పవిత్ర
మైన భక్తురాలి ప్రాణం తీసిందని నాకు నేను ప్రాణం తీసుకుంటానన్నాడు. పరీక్షించటానికి యెవ్వరు కూడ
ను ప్రయత్నం చేయకూడదు. మహా మూర్ఖత్వము. ఎందుకనగా ఆ శక్తి సామర్థ్యములు నీలో వుంటున్నవా
లేవు. అప్పుడు పరీక్షించే అధికారము నీకు యెక్కడనుంచి వస్తుంది. కనుక తన ప్రాణం తాను తీసుకో
నే నిమిత్తమై జయదేవుని ఆజ్ఞకై వెళ్లాడు. ఆయన నవ్వుతూ ఆ కళేబరం దగ్గరకు వచ్చాడు. అక్కడ
కు వచ్చి ఆమెను చూచాడు. నీవు యెంత అదృష్టవంతురాలవు. భగవంతునిలో చేరిపోయావు సుమం
గళిగా వుండు అని ఆశీర్వదించాడు. అప్పుడే యిరువది నాల్గు గీత గోవిందములు పాడాడు. ఈ గీత
గోవిందములు 24 పూర్తై 25 ప్రారంభమయ్యేటప్పటికి ఆమె లేచి కూర్చుంది. ఈ గీత గోవింద
ములను ఆ రాజు రాజ్యమంతా ప్రచారము చేస్తూ వచ్చాడు.

భగవన్నామము పోయిన ప్రాణాన్నైనా యిస్తుందన్నారు. కనుక నామస్మరణ అనేది చాలా
పవిత్రమైనది. ఈ నామస్మరణ చేసే సమయములో హృదయపూర్వకముగా మననము చెయ్యాలి. విద్యార్థులా
రా! యీ నామస్మరణ విషయములో మీరు కొంచెం గమనించాలి. భగవంతుడు సర్వస్వరూపుడు.
అనేక రూపాలు, అనేక నామాలు వుండినవాడు భగవంతుడు. కాని యికపైన మీరు కొన్ని కొన్ని మార్పు
లు చేసుకుంటూ రావాలి. ఇతర దేశస్థులు యిక మిగిలినవారు అనేక మంది భారతీయ సంస్కృతిని
అనేక రకములుగా వారు ఆపోహలతో విమర్శించుతూ వచ్చేవారు. కనుక యీ నామస్మరణ అనేది
ప్రశాంతి నిలయము నుండి ఒక ఆదర్శవంతమైనదిగా ప్రపంచమునకు చాటుతూ రావాలి. రేపటి
నుండి కొన్ని సెలక్టు చేసుకున్న నామాలు చెప్పండి. రాధాకాంత, పార్వతీరమణ, లక్ష్మీరమణా యిలాంటి
వన్నీ మీరు మానివేయండి. యివి వుండటం వల్ల తప్పేమీ లేదు కాని శ్రీరామచంద్రుడు సీతతోనే వుండి

214128718.

వరకు యిది నిజమాలేక stunt చేస్తుండాదా అని పరీక్షించాలని ప్రయత్నించింది. ప్రాణముపోయిన తరువాత వారిని కాల్చవచ్చు. ప్రాణముతో వుండిన మీవదినగారు అందులో పోయి కూర్చోవాలంటే యెంతత్యాగము అన్నది. పద్మావతి చెప్పింది యిది త్యాగము కాదు. సాహసము. నిజముగా భర్త పోయినాడంటే భార్య తక్షణమే తన ప్రాణం విడచాలి. అది సహజమైనది గాని యీ సహగమనములో పోవటము యిది సాహసము. స్త్రీ సాహసమిది. ఇది సరియైనది కాదు అని చెప్పింది. అప్పుడు ఆమె యీవిధంగా అందికదా యీమెను పరీక్షిద్దామని కొంత దూరము పోయివచ్చి అమ్మా జయదేవుని పులి కరచి యనేక విధములుగా బాధపడినాడు అని చెప్పింది. అహా జయదేవుడు పోయాడా అని చెప్పింది. తక్షణమే ప్రాణం విడచింది. రాణిగారికి కంగారు బయలుదేరింది. ఏదో నేను పరీక్ష చేయటానికి యీవిధముగా ప్రయత్నము చేస్తే యింత ప్రమాదము సంభవించిందే అని చాలా బాధపడింది. కొంతసేపయ్యేటప్పటికి జయదేవుడు రాజాగారు యింటికి వచ్చారు. అప్పుడు రాజాగారిని ప్రత్యేకముగా పిల్చి నేను చేసిన యీపాపానికి నేను యమాత్రము సహించుకోలేను నాశరచ్ఛేదము చేయండి అనింది రాణీగారు. నీభావాలు నీవు మార్చుకోవాలిగాని పరీక్షించటానికి ప్రయత్నం చేయటం మూర్ఖత్వము. స్త్రీ హత్య మహాపాతకం కనుక నీముఖము చూడను నాకు నేను ప్రాణము తీసుకుంటానన్నాడు. ఇలాంటి భార్య వుంటుండి ప్రయోజనమేమిటని, యీ పవిత్రమైన భర్తురాలి ప్రాణం తీసిందని నాకు నేను ప్రాణం తీసుకుంటానన్నాడు. పరీక్షించటానికి యెవ్వరు కూడను ప్రయత్నం చేయకూడదు. మహా మూర్ఖత్వము. ఎందుకనగా ఆశక్తి సామర్థ్యములు నీలో వుంటున్నవా లేవు. అప్పుడు పరీక్షించే అధికారము నీకు యెక్కడనుంచి వస్తుంది. కనుక తన ప్రాణం తాను తీసుకొనే నిమిత్తమై జయదేవుని ఆజ్ఞకై వెళ్లాడు. ఆయన నవ్వుతూ ఆకళేబరం దగ్గరకు వచ్చాడు. అక్కడకు వచ్చి ఆమెను చూచాడు. నీవు యెంత అదృష్టవంతురాలవు. భగవంతునిలో చేరిపోయావు సుమంగళిగా వుండు అని ఆశీర్వదించాడు. అప్పుడే యిరువది నాల్గు గీతగోవిందములు పాడాడు. ఈ గీతగోవిందములు 24 పూర్తై 25 ప్రారంభమయ్యేటప్పటికి ఆమె లేచి కూర్చుంది. ఈ గీతగోవిందములను ఆరాజు రాజ్యమంతా ప్రచారము చేస్తూ వచ్చాడు.

భగవన్నామము పోయిన ప్రాణాన్నైనా యిస్తుందన్నారు. కనుక నామస్మరణ అనేది చాలా పవిత్రమైనది. ఈ నామస్మరణ చేసే సమయములో హృదయపూర్వకముగా మననము చెయ్యాలి. విద్యార్థులారా. యీ నామస్మరణ విషయములో మీరు కొంచెం గమనించాలి. భగవంతుడు సర్వస్వరూపుడు. అనేక రూపాలు, అనేక నామాలు వుండినవాడు భగవంతుడు. కాని యికపైన మీరు కొన్ని కొన్ని మార్పులు చేసుకుంటూ రావాలి. ఇతర దేశస్థులు యికమిగిలినవారు అనేక మంది భారతీయ సంస్కృతిని అనేక రకములుగా వారు ఆపోహలతో విమర్శించుతూ వచ్చేవారు. కనుక యీనామస్మరణ అనేది ప్రశాంతి నిలయమునుండి ఒక ఆదర్శవంతమైనదిగా ప్రపంచమునకు చాటుతూ రావాలి. రేపటి నుండి కొన్ని సెలక్టు చేసుకున్న నామాలు చెప్పండి. రాధాకాంత, పార్వతీరమణ, లక్ష్మీరమణ యిలాంటివన్నీ మీరు మానివేయండి. యివి వుండటం వల్ల తప్పేమీ లేదు కాని శ్రీరామచంద్రుడు సీతతో నే వుండి

214128719

నప్పుడు, ఈశ్వరుడు పార్వతితోనే వుండినప్పుడు, విష్ణువు లక్ష్మితోనే వుండినప్పుడు నేనెందుకు నా భార్యతో
వుండకూడదు అనే భావాలు మనకు వస్తున్నాయి. కనుక యిలాంటి భావాలు నీలో రాకుండా వుండేనిమిత్తమై
ఇది యెందుకంటే ప్రకృతి అందువల్లే సీతారామ, పార్వతీపరమేశ్వర. అంటారు యేమిటి. పార్వతి అనేది స్త్రీ కాదు.
లక్ష్మి అనేది స్త్రీ కాదు. రాధ అనేది స్త్రీ కాదు. ప్రకృతిని మొట్టమొదట. ప్రకృతిని తలచుకొనిన తరువాత పరమాత్మను
తలచుకుంటున్నాము మనము. కనుక యీ ప్రకృతిని మొట్టమొదట తలచుకోకుండా పరమాత్మనే
తలుస్తాము. అది ఒక ఉత్తమమైన భావము. చాలమంది మనకు తెలియదు గాని యీ కాలంలో
అంతో కూడను Lord Rama సీతతో తిరుగుతున్నాడు. Lord Siva పార్వతితో తిరుగుతున్నాడు. నేను
యెందుకు తిరగకూడదు. అవిధమైన దింట్లో పెడమార్గము పడుతున్నారు. ఈ విధమైన బోధలు పూ
ర్వము యెందుకు ప్రారంభమైందంటే ప్రకృతిని మొదలు మనము అనుసరించి పరమాత్మను పొం
దాలనే ఆదర్శము కోసము యివన్ని నియమించారు. రాధాకృష్ణ అంటే రాధ ఒక స్త్రీ కృష్ణుడు ఒక
పురుషుడు అని కాదు యిక్కడ. రాధ అంటే ప్రకృతి. రాధ. ధర. ఆమె ప్రకృతిగా వుండే ఆమె. ఆ ప్రకృతి
ని తాను వరిస్తున్నాడు. ప్రకృతిని పోషిస్తున్నాడు. అందుకోసమే మాధవుడు అనగా యేమిటి
మా-ధవ. ధవ అంటే భర్త. లక్ష్మీనాథుడు. లోకనాథుడు. జీవనాథుడు అనే దింట్లో మాధవ. భర్త
అనగా యేమిటి Means ప్రకృతి పరమాత్మల సంయోగమే. కనుక యీనాడు మనము ప్రకృతిలో
వున్నాము. ప్రకృతిని అనుభవిస్తున్నాము. ప్రకృతిని మనము తలచనక్కరలేదు. పరమాత్మను తలు
స్తాము. కనుక యిలాంటి ప్రకృతి తత్వాన్ని యీనాటినుండి మనము వదలి పరమాత్మతత్వములో
ప్రవేశించాలి. ప్రకృతిలోనే వుంటే ప్రకృతి భావాలు, ప్రకృతి పూవులు, ప్రకృతి తలంపులు, ప్రకృతి
చర్యలు కూడను మనలో ప్రవేశిస్తూ వుంటాయి. ఇంకా కొన్ని కొన్ని పాటలు మీరు చెబుతూ వుంటారు.
కొన్ని అర్థరహితమైన పాటలుగా వుంటుంటాయి. ప్రేమతో చెప్తూ వుంటారు. కాని దాని అర్థము కూడను
మనము గ్రహించాలి. ఇప్పుడు గణపతి చెప్పుతుంటారు. ఈశ్వరపుత్రా అని చెబుతూ వుంటాము.
కానీ ఈశ్వరపుత్రుడు గణపతి అని చెప్పి తిరిగి ఈశ్వరుడు కూడను గణపతిగానే వస్తుండాడు. ఒక
తూరి పార్వతికి కుమారుడౌతాడు గణపతి మీ యొక్క దృష్టిలో చూస్తే. ఈశ్వరుడు భర్త అవుతాడు.
అయిన తరువాత సాయిగణేశా అంటుంటే తిరిగి అతనికి ఒక తాండము పెట్టాము మనము. ఒక
తట్టు ఈశ్వరా అని చెప్పేది. తరువాత సాయిగణేశా అనేది. గణేశు డంటే ఈశ్వరుని కుమారుడైపోతాడు.
తానే ఈశ్వరుడు. తానే ఈశ్వరుని కుమారుడు యే విధముగా అవుతుంది. సరైన అర్థముగా వుంటుండదు.
ప్రేమతో చెప్తుంటారు కాని బయటివాళ్లు అనుసరించటం చేత దీనిని కొంతవరకు విమర్శించటా
నికి అవకాశము వుంటుంది. స్త్రీలింగం వచ్చేదగ్గర పాటలన్నీ omit చేయండి. కనుక అంతా
దైవము యొక్క దీనిలో పల రామా, కృష్ణా, గోవిందా, నారాయణా, మధుసూదనా యిలాంటి
పేర్లు యెంతైనా మీరు చెప్పుకుంటూ పాండి. ఇంకా యేమైనా వుంటుంటే మాతా దివ్యమైన
జగజ్జనని కనుక మాత పేరు మీరు ప్రయోగపెట్టుకోవచ్చు. కానీ యీ దాంపత్యమనే దానిని

మాత్రం విసర్జించండి. అది మాత్రం ప్రవేశపెట్టవద్దు. ఆ భజనలు మీరు అభివృద్ధి చేసుకుంటూ దీని ద్వారా జగత్తును యెంతైనా అభివృద్ధిగావించవచ్చును.

కనుక మీరు ముఖ్యముగా యీనాటి నుండి యీపిచ్చి భావాలకు, యీపిచ్చి తలంపులకు అవకాశము నివ్వకుండా పవిత్రమైన భావాలు తప్పును అంటూ వచ్చిన పనిని మీరు చూచుకొని చక్కగా మీరు discipline లో నడచుకొని, క్లాసులో మంచి మార్కులు తెచ్చుకొని, మీ తల్లిదండ్రులను సంతోష పెట్టే దానికి మీరు పూనుకోండి. కానీ మీరు ఒకటి మాత్రం మరచిపోకండి. స్వామికి కోపం అని మీరు వూహలో కూడను వూహించకండి. కోపము లేదు నాకు. ఈ ఆటు మీకు సహజమే. ఇలాంటివి తెలిసి కూడను నేనెందుకు కోపపడతాను. ఎప్పుడు మీరు realise అయేది అని బాధ. మంచిగా నడచుకోలేదే అని బాధ. సరిగా చదవటం లేదే అని బాధ. ఒకరికొకరు ఐకమత్యముగా వుండటం లేదే అని బాధ. ఎప్పుడు చూచినా కూడ ఒకరిని చూచి మరొకరు అసూయపడటము, ఒకరిపైన ఒకరు కోపంగా వుండటము ఒకరిపైన ఒకరు చాడీలు చెప్పటము యిది మనయొక్క పిల్లలకు వుండవలసినది కాదు. కాని యిది మొత్తముపైన అందరికీ వుంటూఉన్నాది. ఒకరు అతనికి జలసీ వున్నదని అంటారు. కానీ నాకు మాత్రం లేదా అని వాడు యోచన చేసుకోటం లేదు. ఇతరులను చెప్పేవాడు తనలో లేకుండా చూచుకోవాలి. అయితే యిక్కడ యింతకాలం అనుభవించినందుకు ఆ కృతజ్ఞతను మాత్రము హృదయంలో పెట్టుకోండి. కృతజ్ఞత లేకపోతే మనము నిజముగా మృగముల కంటె హీనమై పోతాము. ఎవ్వరైనా సరే చేసిన మేలు మరువరాదు. మరచినవాడు కృతఘ్నుడుగాని కృతజ్ఞత వుండినవాడు కాదు. అది మనలో వుండినంత కాలం మనం క్షేమంగా అభివృద్ధి పొందుతాము. ఎంతటి వున్నత స్థాయినైనా చేరుతాము. అహంకారము, కృతఘ్నత రెండూ పోవాలి. అహంకారాన్ని వుంచుకోకూడదు. కృతఘ్నుడు కాకూడదు. ఇవి రెండే మానవుని ప్రధానమైన నేత్రములు. కనుక మీరు చదువుకొని త్వరలోపల మార్చికి exams వస్తున్నాయి. సరైన రీతిలో మీరు వున్నత స్థాయిని అందుకోవాలి ప్రతివ్యక్తికి కూడను O grade రావాలి. నాకు 60% వచ్చింది 50% వచ్చింది అంటారు. 50% వస్తే 50% పొయినట్లు. 60% వస్తే 40% యేమైపోయినట్లు. ఇవంతా కూడదు. అంతటికంతా తేవాలి. అలాంటి విద్యార్థులుగా తయారుకావాలి. Hostel లో మీరు సరైన క్రమశిక్షణ అభివృద్ధి పరచుకోండి. మీరు యీ రోజు వుండవచ్చు. రేపు పోవచ్చు. కానీ వచ్చే పిల్లలకు ఆదర్శమును చూపించాలి. మంచి ఆదర్శమును. పోయిన పిల్లలు అంతా యిట్లా వుండినారు. చెడ్డపేరు తేకూడదు. చక్కని ఆదర్శమును చూపించాలి. ఈ విధముగా వుండి మరు సరియైన పేరు తెచ్చుకొని అయ్యో యిలాంటి మంచి పిల్లవాడు Hostel నుండి pass అయి వెళ్లిపోయినాడే అని వుండే పిల్లలకు ఆవిధమైన ప్రేమ భావము అభివృద్ధి అయ్యేట్లుగా మీరు పోవాలి. అబ్బ ఆ పిల్లవాడు పోయినాడు బాలా సంతోషం ఆ విధమైన విసుగు పుట్టే రీతిగా మీరు ప్రవర్తించకూడదు. మీరు విడచి పోయినా మీ పేరు Hostel కు మంచిగా వుండాలి. ఏమీ మీకు అక్కరలేదు, స్వామి చెప్పినది పవిత్రమైనదని మీరు

పూర్తి విశ్వసించి దాన్ని అనుసరించండి. మీరు యింతటి ఉన్నత స్థితికైనా పోతారు. నాకోసం నేను యెప్పుడు యెవరిని యేమి చెప్పలేదు. చెప్పను కూడ. ఆవిధమైన ఉత్తమ భావాలు పెంచుకొని పవిత్రమైన జీవితాన్ని గడిపి ఆదర్శవంతమైన దీనిని భారత దేశానికి అందించటానికి మీరు పూనుకోండి. అదే నాకానందము. తల్లి తండ్రుల ఆజ్ఞ శిరసావహించండి. నేను అనేక పర్యాయములు చెప్పాను. మీ Food, మీ head మీ blood అంతా తల్లి తండ్రుల యొక్క gift. వారికే మనము కృతజ్ఞత నందించలేకపోతే యింక యెవరికో యే రీతిగా అందించగలము. ఏమీ ప్రయోజనము లేదు. వారిని మాత్రము ధిక్కరిస్తూ వుంటాము క్రొత్తగా వచ్చిన భార్యను మాత్రం అనుసరిస్తుంటాము. ఇది కాదు మన యొక్క ఆచరణ. వారికి యివ్వవలసిన స్థానం వారికి యివ్వండి. వీరికి యివ్వవలసిన స్థానం వీరికి వుండాలి. ఎప్పటికైనా గాని తల్లి తండ్రులకు కొడుకులమే మనము. ఈ నాడు భార్య చాలా అమృతంగా వుంటుంది. తల్లి విషముగా వుంటుంది. అది యే పిల్లవాడికి సరియైనది కాదు. తన్ను పోషించి, పెద్ద చేసిన తల్లి విషమైతే నిన్న మొన్న వచ్చిన యిప్పుడు నీకు విషము కాకూడదు. అది కేవలము ఒక భ్రమ. Today and Tomorrow marriage అయిన తక్షణమే wife is life అంటారు. తరువాత wife is knife చాలా జాగ్రత్త. చాలా బాధలు పడతారు. అది చూచుకోవాలి. దాని నుంచి వారిని అదుపులో పెట్టుకోవాలి. వీరికి తగిన గౌరవ మర్యాదలు యివ్వాలి. ఇక్కడ నుంచి పోయి ఆదర్శవంతమైన గృహస్థులుగా వుంటూ ఉండండి. శ్రీ సాయి institute నుండి వచ్చిన పిల్లలు యెల్లా బాగున్నారు. చిలకా గోరింకల్లాగా వున్నారే అని అనుకోవాలి అందరు. ఎప్పుడు చూచినా పోట్లాడటం, పోట్లాడటం యిలాంటివిగా వుండకూడదు. ఇద్దరు ఆదర్శవంతమైన రీతిగా ఆధ్యాత్మికముగాను లౌకికముగాను మీరు యితరులను ప్రబోధ చేయటం చేయాలి. ఇంక మూడు నాలుగు నెలలో MBA 2nd year పిల్లలు, PG పిల్లలు అందరు వెళ్ళిపోతున్నారు. కానీ పోయేవారు మాత్రము చక్కగా అక్కడకు వెళ్ళిన తరువాత స్వామి వాక్యాలు ఒకటి రెండైనా మీరు మనసులో పెట్టుకొని ఆదర్శముగా నిరూపిస్తారని నేను ఆశిస్తూ ఆశీర్వదిస్తూ నా ప్రసంగాన్ని విరమిస్తున్నాను.

మొన్న చెప్పాను. Love of God. Fear of Sin, Morality in Society ఈ మూడు మీరు దృష్టిలో పెట్టుకోండి. అవకాశము చిక్కినప్పుడు సమాజములో ప్రవేశించి సేవలు చేయండి. సేవలు చాలా అవసరము. ఆ సేవ నిమిత్తమే నీ దేహము వచ్చింది. పరోపకారార్థమిదం శరీరం. శరీరమాద్యం ఖలు ధర్మసాధకం. అంతే కానీ యేదో Loading, unloading చేసుకొని వూరికే Road Roller మాదిరి మనము తయారు కాకూడదు. సేవలు చెయ్యాలి. నడుము వంచాలి. మీరు పని చేస్తూ కూడను యితర యోచన చేయకుండా భజన చేసుకుంటూ పని చేయండి.

కనుక నీ మనసు మంచిమాటలు వినటానికి ప్రయత్నించాలి.

మాట ఒకటి వినరే మంచిమాట ఒకటి వినరే
మాట వినక పిచ్చి ఆటలాడుదురే ॥మాట॥
మాటి మాటికిరాదు మానవ జన్మము
బాట ఒకటేరా నావికుడా... దానీవు ॥మాట॥
వాసనలు వదల వగ తెలియక మీరు
ఆశలు అరమర చేసి తిరేమి
వాసలు క్లేశము ద్వేషము వదలి
దాసుడై సత్యసాయీశుని వరింపుము ॥మాట॥

మంచిమాట వినరు మనసిచ్చి చెప్పిన, చెడ్డమాటలంత చెవికి చేర్చు. చెడ్డమాటలు మాట్లాడుతున్నారంటే అందరు చెవులు నిక్కబొడుచుకు వచ్చి వింటారు. మంచిమాట ఆయిదా అని వెళ్ళిపోతుంటారు. ఇదియీ వయసులో వుండిన దుర్భావము. అదొక దురదృష్టము. చెడ్డమాటలు అనుయిది అక్కరలేదని వెళ్ళిపోవాలి. ఇది నిజమైన అదృష్టము. ఇంకా వీలుపడితే వాళ్ళకు బుద్ధి చెప్పి యిలాంటి మాటాడవద్దని చెప్పాలి. మంచిమాటలా మనసంతా అక్కడ యేకాగ్రత పరచి వినండి. జీవితము యొక్క రహస్యాన్ని చక్కగా గుర్తించుకోవాలి.

జయదేవుడు వుండేవాడు. పరమభక్తుడు. కృష్ణా అనేటప్పటికి శరీరమంతా మరచిపోయేవాడు. అతని భార్య పద్మావతి. వంగదేశపు రాజు కూడను పరమభక్తుడు. ఆ రాజు రాణిగారు యిద్దరు కూడను వచ్చి వీరు చేస్తున్న భజనలు, వీరు చేస్తున్న సేవలకు యెంతో పరమానందము పొందేవారు. ఈ సత్సంగము మనకు లభించిందే యింక రాజ్యమెందుకు, యీ పదవులెందుకు, యీ ధనమెందుకు యివన్నీ నాకెందుకు యివేవీ నాకక్కర్లేదని అతను చేస్తున్న చర్యలన్నింటిని చక్కగా గుర్తించుకుంటూ వుండేవాడు. ఇది భక్తికి సరైన లక్షణము. అతను యే విధమైన కష్టనష్టములకు, దుఃఖములకు విచారములకు మనసు యిచ్చేవాడు కాదు. ఎప్పుడు కూడను కృష్ణ చేష్టలలోపలనే, కృష్ణుని ఆటలు, కృష్ణుని పాటలు, కృష్ణుని మాటలు యివి తప్ప మరొక మాటలు లేవు అతనికి. ఒక్కొక సమయములో భార్యను కూడను కృష్ణుడనుకునేవాడు. అప్పుడు ఆమె యేమిటండి నేను అంటే అప్పుడు కొంచెము తెలివి తెచ్చుకొనేవాడు. ఆ విధముగా తాదాత్మ్య భావన పొందినాడు కృష్ణునితో.

ఒకనాడు జయదేవునితో యీ వంగదేశపు రాజు అతను ఆనందముగా ఆడుకుంటూ పోతుంటే అతనితో పాటు యితను వెళ్ళాడు. ఏ సిపాయిలు, యే విధమైన అధికారులను వెంటబెట్టుకు పోలేదు. మనసు యేమైనా కొంత మాలిన్యమైతే తక్షణమే ఆ కృష్ణునితో నీవు దూరము వుండు కృష్ణా! నా దగ్గరకు రావద్దు. నా మనసంతా మాలిన్యమైపోయింది. నీవు రావటానికి వీలులేదు. ఈ పాడైన హృదయము